# క్రీస్తుకు పెండ్లి కుమార్తె

సంఘాన్ని మన యెదుట నిలుపుటలో దైవ ప్రేరేపణ పలువిధములైన రూపాలతో చిత్రించింది. ప్రతి రూపచిత్రం కూడా ఒక ప్రత్యేకమైన లక్షణాన్ని నొక్కి చెప్పింది. ఏలుబడిని ఒత్తి పలకడంలో సంఘము రాజ్యంగా తెలుపబడింది. ఒక్క శరీరంగా దాని ఏకత్వం నొక్కి చెప్పబడింది. ఈ పఠనంలో సంఘము క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెగా చిత్రింపబడిన దానిని చూస్తాం. పలు లేఖన భాగాలు ఈ భావనను బోధిస్తాయి, వాటిలో ప్రతి ఒక్క దానిని మనం చూస్తాం (యోహాను 3:28-30; ఎఫెసీ. 5:22-32; రోమా 7:1-4; 2 కొరింథీ. 11:2లను చూడు). ఈ రూపచిత్రం క్రింద సంఘాన్ని మనం పూర్తి చేసినప్పుడు పలు పాఠాలు మనకు స్పష్టమౌతాయి.

## క్రీస్తుతో వివాహం అవడానికి మెట్లు

రాజ్యంగా సంఘాన్ని మనం ఆలోచించినప్పుడు, క్రైస్తవులుగా మనం మారినప్పుడు, దేవుని రాజ్య పౌరులంగా చేయబడతామనే రూపకాలంకారానికి సరిపోయింది. సంఘాన్ని కుటుంబంగా మనం ఆలోచించినప్పుడు, క్రొత్త జన్మను గూర్చి వెంటనే ఆలోచిస్తాం. అదే విధంగా, సంఘాన్ని పెండ్లి కుమార్తెగా మనం ఆలోచించినప్పుడు, మనం క్రీస్తుకు వివాహం అవబడ్డాం అనే విధానంచేత మన మార్పులోని మెట్లను ఆలోచిస్తాం.

అక్షరార్థమైన వివాహానికి, క్రీస్తుతో సంఘం యొక్క వివాహానికి పెట్టబడిన పోలిక బహు విశేషమయ్యిందే. మారినవాడు తొలిగా క్రీస్తునందు విశ్వాసముంచాలి. తరువాత తన గత జీవితంనుండి మారుమనస్సుతో మరలాలి. ఆ మీదట, అతడు ఆయనయందలి తన విశ్వాసాన్ని ఒప్పుకోవాలి. అటు తరువాత, తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామమున బాప్తిస్మం పొందడమనేది వస్తుంది. స్త్రీ పురుషులను వివాహమందు జతచేసే ఉత్సవానికి బాప్తిస్మాన్ని పోల్చవచ్చు. బాప్తిస్మం పొందువరకు ఒక వ్యక్తి క్రీస్తుతో "వివాహమందు" జత చేయబడడం సంపూర్ణం కాదు (మార్కు 16:16). విశ్వాసమొక్కటి మాత్రమే వారిని వివాహమందు జతచేయదు. ఒప్పుకోలు సహితం వివాహాన్ని పూర్తి చేయదు; ఉత్సవం జరగాల్సిందే.

## ఏ యితర చెలికాడు లేక చెలికత్తె ఉండకూడదు

రెండవ సత్యము రోమా 7:1-6లో బోధించబడింది. క్రీస్తుకు వివాహం చేయబడక మునుపు ఉన్న చెలికానిని లేక చెలికత్తెను మార్పు పొందకముందు తప్పక వదులుకోవాలని పౌలు దృఢంగా చెప్పాడు. ఈ లేఖన భాగమందు గతంలో ఉన్న చెలికాడు మోషే ధర్మశాస్త్రమని స్పష్టంగా బోధిస్తుంది. క్రీస్తు ప్రభువు యొక్క మరణం దానినుండి మనలను విడుదల చేసింది. మృతులలోనుండి లేచిన క్రీస్తు అను వేరొకని వివాహం చేసికొనడానికి అది అవకాశం కల్పించింది. ఈ వాస్తవం గలతీ. 3:23, 24; కొలస్సీ. 2:14; హెబ్రీ. 10:9, 10ల వంటి యితర లేఖన భాగాల్లో కూడా నొక్కి చెప్పబడింది. మోషే ధర్మశాస్త్రానికి, సువార్తకు ఒకేసారి బద్ధులైయుండగోరే ఆత్మ సంబంధమైన వ్యభిచారం విషయంలో దోషులైయుంటారు.

## క్రీస్తుకు ఒకే సంఘం ఉంది

ఈ రూపచిత్రంలో నొక్కి చెప్పబడే మూడవ పాఠం ఏమంటే, క్రీస్తుకు ఒకే ఒక సంఘం ఉంది. ఒకే సంఘం ఉండాలని, నా అభిప్రాయంలో, నేను చెప్పలేదు; లేదా కొంతమంది కాన్ఫరెన్సుగా కూడి ఒకే సంఘం ఉండాలని తీర్మానించినట్టు నేను చెప్పనూ లేదు. అయితే, క్రీస్తుకు ఒకే ఒక సంఘముందని క్రొత్త నిబంధన బోధిస్తుంది. సంఘాన్ని ఏకవచనంగా ఉపయోగించిన మత్తయి 16:18; ఎఫెసీ. 5:25 వంటి లేఖన భాగాలు ఈ విషయాన్ని నొక్కి పలుకుతున్నాయి. పలు విధములైన అలంకారిక భాషా ప్రయోగాలు ఈ వాస్తవాన్ని ఉదహరిస్తున్నాయి. క్రొత్త నిబంధన ఉపయోగించే రూప చిత్రాలు క్రీస్తుకు ఒకే "సంఘమున్న" దన్న వాస్తవాన్ని స్థిరపరచుతున్నాయి. సంఘము క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెయై ఉన్నదనే దానికంటే వాటిలో యింకా ఏదియు బలమైనది కాదు. బహు భార్యత్వాన్ని క్రీస్తు ప్రభువు ఖండించారు. ఆయన ఒకటి బోధించి మరొక దానిని ఆచరించేవారా? ఆయనకు బహు భార్యత్వముందా?

## సంఘము యొక్క పవిత్రత

సంఘము యొక్క పవిత్రత అనే రూపచిత్రంపై నొక్కి చెప్పే ప్రాథమిక పాఠానికి యిప్పుడు మనం వచ్చాం: సంఘాన్ని తన పెండ్లి కుమార్తెగా చిత్రింపబడిన దానిలో క్రీస్తు తన సంఘంపట్ల ఎంతటి గౌరవాన్ని కలిగియున్నాడో నిరూపిస్తుంది. ఆయన దానిని పరిశుద్ధపరచి పవిత్రపరచాడు. తన పెండ్లి కుమార్తె యెడల ఆసక్తి కలిగియున్నాడు. ముడుతయైన కళంకమైన అట్టిది మరేదైనను లేకుండ దానిని తన యెదుట నిలుపుకో గోరాడు. పవిత్రమైన జీవితాలను జీవించేవారిని కొనిపోడానికి ఆయన తిరిగి రానైయున్నాడు. తన పెండ్లి కుమార్తె అపవిత్రులు, అపరిశుద్ధులతో కూడియుండదు. క్రీస్తు తిరిగి వచ్చేటప్పుడు తమను మెచ్చి ఆయన స్వంతంగా స్వీకరించడానికి సంఘంలోని ప్రతి సభ్యుడు క్రొత్త జీవితాన్నారంభించే తీర్మానం తీసుకోడానికి ఈ సత్యం పురిగొల్పాలి (ఎఫెసీ. 5:23-35).

## ముగింపు

సంఘము క్రీస్తునకు పెండ్లి కుమార్తె అనే విషయం చాలా అందంగా, ప్రముఖంగా చెప్పబడింది. పరిశుద్ధాత్మచే ఉపయోగింపబడిన ఈ ఉదాహరణ సంఘం యొక్క ప్రాముఖ్యతలలో విలువైన అవలోకనలు కలుగునట్లు మనం సమ్మతించుదుము గాక.

## మూడు రాజ్యములు

**ప్రకృతి రాజ్యము.** మనం నివసించే ఈ భౌతికమైన లోకము ప్రకృతి సంబంధియైన మనిషి యొక్క శరీరసంబంధమైన దేహం కొరకైన రాజ్యమైయుంది. దేవుడే ఈ పరిధికి ఏలికయనుకో. భూ జనులందరు దీని పౌరులైయున్నారు. ఇది ప్రకృతి చట్టాలచే పాలింపబడుతుంది. ఈ ప్రకృతి చట్టాలు దేవుడు నియమించిన చట్టాలే. అవి హెచ్చు తగ్గులు కానివి, ఆధారపడదగినవి, మరియు దేవుని ఉనికికి బహు బలీయమైన రుజువులలో ఒక దానిని అవి తెలియ జేస్తున్నాయి.

**కృపా సామ్రాజ్యము.** ఈ కృపాసామ్రాజ్యమే, "దేవుని రాజ్యము," "క్రీస్తు రాజ్యము," "పరలోక రాజ్యము" అనియు చెప్పబడింది. ఇది సంఘం, అంధకార సంబంధమైన అధికారంలోనుండి విడుదల చేయబడి దేవుని కుమారుని రాజ్య నివాసులుగా చేయబడిన జనులతో యిది కూడియుంది (కొలస్సీ. 1:13). క్రీస్తు దీనికి రాజు; ఆయనే మన ఏలిక (మత్తయి 28:18; ఎఫెసీ. 1:22, 23). ఆయన పరిధి ఆత్మ సంబంధమైన రాజ్యం. దాని చట్టము పరిశుద్ధాత్మచే యివ్వబడిన క్రొత్త నిబంధన.

**మహిమ రాజ్యము.** మూడవ రాజ్యము మహిమపరచబడిన మానవుని యొక్క మానవుని కొరకైన రాజ్యం. ఈ రాజ్యములోనికి ప్రవేశం నమ్మకస్థులైన వారికి సమృద్ధిగా లభిస్తుంది (2 పేతురు 1:11). అది పరలోకమే. అక్కడ దేవుడే ఏలిక, విమోచింపబడినవారిని ఆయన నిరంతరం ఏలుతూ ఉంటాడు.